
గురుద్వార్‌లో ప్రార్థనలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని


బల్కంపేటలో జరిగిన ఆత్మీయ సభలో మాట్లాడుతున్న తలసాని

# ఏ గట్టున ఉంటారో తేల్చుకోండి

- ప్రజల మధ్య ఉండే బీఆర్ఎస్ కావాలా ఢిల్లీ గుప్పిట్లో ఉండే నేతలు కావాలా
- రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులు
- అన్ని మతాలకు తగిన ప్రాధాన్యం
- అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి
- ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్/బన్సీలాల్‌పేట్, నవంబర్ 27 : అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే చక్కటి భవిష్యత్ కార్యాచరణ పట్ల తగిన అవగాహన ఉన్న నాయకుల వల్లే సాధ్యమని, అది బీఆర్ఎస్ ప్రభుత్వాధినేత కేసీఆర్‌తోనే సాధ్యమని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం రాత్రి అమీర్‌పేట్ డివిజన్‌లోని గుంగుబాయి బస్తీ, బుద్ధనగర్, అంకమ్మ బస్తీ, హై ఎలైట్, వెల్ఫేర్ అసోసియేషన్, ఈడెన్ అపార్ట్ మెంట్స్‌లలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన పాల్గొన్నారు.

- తలసాని మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో నియోజకవర్గంలో రూ. 1400 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.
- ప్రజలకు మౌలిక వసతులు, పేదల వైద్యానికి పెద్దాసుపత్రులు, పేద విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల పెంపు, మధ్య,దిగువ తరగతి ప్రజల కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్మాణాలు, బస్తీల్లో కమ్యూనిటీ హాళ్లు, బస్తీ దవాఖానల వంటి అనేక సదుపాయాలను పేదల కోసం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యువకులు పెద్దసంఖ్యలో తలసాని సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి సహా వివిధ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గురుద్వార్‌లో ప్రార్థనలు..**

గురునానక్ జయంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ సనత్‌నగర్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోమవారం ఉదయం అమీర్‌పేట్‌లోని గురుద్వార్‌లో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అనన్జిత్ కౌర్, సర్దార్ కుల్వంత్ సింగ్, తెలంగాణ మైనార్టీ కమిషన్ మాజీ సభ్యులు సర్దార్ సురిందర్‌సింగ్ పాల్గొన్నారు.



మహిళకు నమస్కరించి ఓటు అడుగుతున్న మంత్రి తలసాని

**బిడ్డా..నువ్వే గెలవాలి**



### పేదలకు అండగా ఉంటాం

తెలంగాణ ఏర్పడ్డాక పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని, కండ్లముందు అద్భుతంగా జరిగిన అభివృద్ధిని చూశారు కాబట్టి బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని ఉప్పలమ్మ దేవాలయం పరిసరాలు, డివైన్ లైఫ్ సొసైటీ, చాచానెహ్రూనగర్ ఫేజ్ 2, 3, డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రాంతాల్లో ఇంటింటా పాదయాత్ర నిర్వహించారు. అడుగడుగునా ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ నెల 30న కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ పాదయాత్రలో బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, డివిజన్ కార్యదర్శి రాజేందర్, నాయకులు కే.లక్ష్మీపతి, బాల్‌రాజ్ యాదవ్, ప్రేమ్‌కుమార్, అరుణ్, రమణ, దేశపాకశ్రీను, జ్ఞాని, కేఎమ్.కృష్ణ, విజయ్‌శంకర్, వినయ్‌కుమార్, నర్సింగ్‌రావు, రజాక్, ఫహీమ్, అబ్బాస్, సీమ, శ్రీలక్ష్మి, మాధవి, మహావీర్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడి**



బేగంపేట్ నవంబర్ 27: సనత్ నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి బీఆర్ఎస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని సనత్‌నగర్ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. సోమవారం ఆదర్శనగర్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారం నేటితో ముగియనుందని చివర రోజు సనత్‌నగర్ నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

- మంగళవారం ఉదయం పద్మారావునగర్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు.
- పద్మారావునగర్ నుంచి ఐడీహెచ్ కాలనీ,బన్సీలాల్‌పేట్, జబ్బార్ కాంప్లెక్స్, మోండా మార్కెట్, పాత గాంధీ ఆసుపత్రి, షోలాపూర్ స్వీట్‌హౌస్, మహంకాళి టెంపుల్, కళాసీగూడ, రాణిగంజ్, బేగంపేట్ పాటిగడ్డ, ఓల్డ్ కస్టమ్స్‌బస్తీ, ఎస్ఆర్‌నగర్, బల్కంపేట్, సనత్‌నగర్‌లోని వివిధ ప్రాంతాల్లో బైక్‌ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు.
- ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. ప్రధానంగా శీనన్న ప్రజల మధ్య ఉండే వ్యక్తి మీరు, మాకు ఏ అవసరం వచ్చినా మీ దగ్గరకు వస్తే పరిష్కారం అవుతుంది అనే నమ్మకాన్ని ప్రజలు వ్యక్త పరుస్తున్నారన్నారు.
- సంక్షేమ ఫలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు రాని వారు ఏ మాత్రం బాధ పడవద్దని బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి ఏర్పాటు అయ్యాక తప్పకుండా ఇండ్లు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.
- అత్యధిక మెజార్టీతో తలసాని శ్రీనివాస్‌యాదవ్ గెలవబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు.

### మీరే.. నా బలగం


అభిమానంతో గజమాలతో సన్మానిస్తున్న బోయిగూడ వాసులు


ప్రచారంలో భాగంగా మంత్రి తలసానికి స్వాగతం పలుకుతున్న మహిళలు


నియోజకవర్గంలో పాదయాత్ర, ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ యువకులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్


బన్సీలాల్‌పేట: బోయిగూడలోని ముస్లిం బస్తీలో మంత్రి తలసానికి మద్దతుగా ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పద్మారావునగర్‌లోని సాయిబాబా దేవాలయం సమీపంలో మంత్రి తలసానికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రామస్వామి కాంపౌండ్ బస్తీలో, చాచానెహ్రూ నగర్ బస్తీలో తలసానికి మద్దతుగా ప్రచారం

